ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 350 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 28 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి లేఖ

### హెచ్‌సీయూసీ భూముల వేలాన్ని విరమించుకోవాలని సూచన



**హైదరాబాద్, మార్చి 27 (ప్రభాత ఉదయం):** హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూముల వేలాన్ని విరమించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వం భూమి అని దీనికి హెచ్‌సీయూకి సంబంధం లేదని మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ భూమిలో ఎలాంటి బఫెలో లేక్ , పికాక్ లేక్ లాంటివి లేవని స్పష్టం చేశారు. రాతి నిర్మాణాలు, పుట్టగొడుగు ఆకారపు అపురూపమైన రాయిని గ్రీన్ జోన్‌గా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బడ్జెట్ డిస్కషన్ సందర్భంగా ఈ గచ్చిబౌలిలో వివాదాస్పద భూమిపై మాట్లాడారు. అక్కడ ఐటీ, ఇతర పరిశ్రమలు వచ్చేలా చేస్తున్నామని తెలిపారు. అక్కడ రిజర్వ్? ఫారెస్ట్ లేదని జింకలు, పులులు, సింహాలు ..మిగతా 2లో

## అక్రమ వలసదారులకు ఇదేమీ ధర్మసత్రం కాదు

### చట్టబద్ధంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం
### దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది
### ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ, మార్చి 27 (ప్రభాత ఉదయం):** అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలం బిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో ..మిగతా 2లో

## మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది

### వందశాతం రుణామాఫీ నిరూపిస్తారా?
### దొడ్డువడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది
### బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
### ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్



**హైదరాబాద్, మార్చి 27 (ప్రభాత ఉదయం):** కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా ..మిగతా 2లో

## 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం

### డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తి లేదు
11 ఏళ్లయినా ఏపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానంలో సిఎం రేవంత్



**హైదరాబాద్, మార్చి 27 (ప్రభాత ఉదయం):** డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉ ందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శకంగా జరగాలి. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని ..మిగతా 2లో



## వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

### కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు
### నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు
### తెలంగాణను అప్పులకుప్ప చేసి అప్పగించారు
### అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది
### కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు
### కెటిఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సిఎం రేవంత్ ఆగ్రహం

**హైదరాబాద్, మార్చి 27 (ప్రభాత ఉదయం):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ..మిగతా 2లో

## ఐదేళ్లలో 4,3664 కోట్ల అప్పులు

### కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్ప రూ.2 లక్షల 20 వేల కోట్లు
### వెల్లడించిన కాగ్ నివేదిక ...
### అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మార్చి 27 (ప్రభాత ఉదయం):** తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు-కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఇః పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు- ఖర్చు చేసినట్టు- కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు ..మిగతా 2లో




## ఓలా, ఉబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం

### చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం
### త్వరలోనే దేశీయంగా క్యాబ్ సర్వీసులు
### కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 27 (ప్రభాత ఉదయం):** ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్ఆయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధి పత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం ..మిగతా 2లో



## శ్రీ శ్రీ శ్రీ కలియుగ దైవం శ్రీ కృష్ణ పరమాత్మ ఆధ్వర్యంలో ఘనంగా మహా యజ్ఞం

కొత్తకోట, మార్చి 27(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కలియుగ దైవం శ్రీకృష్ణ పరమాత్మ ఆలయంలో మహా యజ్ఞం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. శ్రీ శ్రీ శ్రీ కలియుగ దైవం శ్రీ కృష్ణ పరమాత్మ విగ్రహా ప్రతిష్ట నిర్వహించి 41వ రోజు పూర్తి అయినా సందర్భంగా.. మహాయజ్ఞం ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ మహాయజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి పాలమూరు జిల్లా సీడీసీ మాజీ చైర్మన్ బీసం చిన్నకేశవరెడ్డి , మాజీ ఎంపీటీసీ సత్యం యాదవ్ దంపతులు, బి.ఆర్.ఎస్ పార్టీ కొత్తకోట మండల యూత్ అధ్యక్షులు పసుపుల నెహ్రూ, హన్మంత్ యాదవ్, మోహన్ యాదవ్, ముంత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా రావుల చంద్రశేఖర్ రెడ్డి

కొత్తకోట, మార్చి 27(ప్రభాత ఉదయం) నరాల సంబంధించిన వ్యాధితో అనారోగ్యానికి గురైన బాలుడికి మాజీ శాసనసభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి అండగా నిలిచారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆటో యూనియన్ కార్మికుడు మహ్మద్ ఆఫీస్ తన కొడుకు మహ్మద్ సోయాక్ ఎనిమిది సంవత్సరాలు బాబుకు రెండు కాళ్లు నరాల బలహీనత వల్ల రెండు కాళ్లు నడవడం లేదు ఆ వైద్య సహాయం కోసం మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన పెద్ద మనసుతో వారికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ ఉంగుళం తిరుమల్ గులాం ఖాదర్ ఖాన్, బి ఆర్ ఎస్ నాయకులు జనుంపల్లి బిచుపల్లి యాదవ్,గౌస్. గంధం పరంజ్యోతి, మహమ్మద్ వహీద్, మహమ్మద్ ఖాదర్, తోట శ్రీనివాసులు, పూదూరు మోహన్, ఆంజనేయులు, ఆటో యూనియన్ అధ్యక్షుడు తాతారాం తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో త్రాగునీరు, రోడ్ల సౌకర్యాలపైన దృష్టి సారించిన ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశీకృష్ణ

### అభివృద్ధి పథంలో గ్రామలు.. హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

చెన్నూర్, మార్చి 27. (ప్రభాత ఉదయం): చెన్నూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాకింగ్ లో భాగంగా పలు గ్రామాలు, వార్డుల్లోని, తిరిగి ప్రజలను వారి అవసరాలను అడిగితెలుసుకున్నారు. ముందుచూపు ప్రణాళికతో వెనుకబడి ఉన్న గ్రామాల్లోని ఎస్సీ కాలనీలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేలాగా రోడ్లు, డ్రైనేజీ, ఎస్సీ కాలనీలలో మంచినీటి సౌకర్యం కోసం బోర్లను వేయించారు. చెన్నూరు మండలంలోని 30 గ్రామాలలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ, వాటర్ సదుపాయాల వంటి అభివృద్ధి పనులను చేపట్టారు. అందుకోసం ఎన్ ఆర్జిఎస్, సిఎస్ఆర్, ఈజీఎస్, డీఎంఎఫ్టి నిధులలను మంజూరు చేసారు. ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ ఆదేశాల మేరకు గ్రామాలలో ఇప్పటికే కొన్ని పనులు పూర్తికాగా, మరి కొన్ని పనులనుచేపట్టారు. మండలంలోని వెంకంపేట, ఎర్రగుంటపల్లె, సుందర్శాల, ఓతుకులపల్లె గ్రామాల్లోనీ ఎస్సి కాలనీలో తాగునీటి సమస్య ఉందని, ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వివేక్ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఆయా గ్రామాల్లో ఐదు బోర్లను మంజూరు చేసి ఆ గ్రామాల ప్రజల కు నీటి సౌకర్యాన్ని కల్పించాలని, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్పందించిన అధికారులు వెంటనే ఐదు బోర్లను వేయించడం జరిగిందని, గ్రామస్తులు తెలిపారు. అందుకు గ్రామస్థులు హర్షంవ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణలకు కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అధికారుల స్పందనతో సమస్యకు పరిష్కారం

చెన్నూర్, మార్చి 27 (ప్రభాత ఉదయం): బిల్లు మంజూరుకు కమీషన్ కోరుతున్నారనే ఆరోపణలపై 'ప్రభాత ఉదయం' లో కథనం ప్రచురించిన తర్వాత అధికారులు అప్రమత్తమయ్యారు. చెన్నూరు అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అంగ అరుణ చేసిన ఫిర్యాదును కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో, ఎంపీడీవోకు వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో అధికారుల విచారణ అనంతరం అంగ అరుణ కు బకాయిల చెల్లింపునకు గ్రీన్ సిగ్నల్ లభించింది. సంబంధిత అధికారులు రేపు చెక్కును అందజేస్తామని వెల్లడించారు. కలెక్టర్, ఎంపీడీవో ల సత్వర చర్యకు అంగ అరుణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనపై స్థానికులు స్పందిస్తూ, ప్రజాసమస్యలను మీడియా వెలుగులోకి తీసుకురావడం ఎంత ముఖ్యమో మరోసారి రుజువైందని పేర్కొన్నారు.

# ఐదేళ్లలో 4,3664 కోట్ల అప్పులు

మొదటి పేజీ తరువాయి...

ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమీషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు.

## అక్రమ వలసదారులకు ఇదేమీ ధర్మసత్రం కాదు

మొదటి పేజీ తరువాయి...

అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తామని హోంమంత్రి లోక్‌సభలో వెల్లడించారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశామన్నారు. వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025 ప్రకారం.. ఎవరైనా నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్‌లోకి ప్రవేశిస్తే లేదా దేశంలో ఉంటున్నట్లు- తేలితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని షా తెలిపారు. అక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లా దేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు.

## మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది?

మొదటి పేజీ తరువాయి...

కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంచా చాలా ఉన్నాయి.. -క్రై-మ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ-ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. ప్రజాపాలన ఇలా ఉందంటూ కేటీ-ఆర్ తీవ్రంగా విమర్శించారు. ఇక్కడ సభలో అంత ఫ్రస్టేషన్ ఉంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి లేఖ

మొదటి పేజీ తరువాయి...

లేవని తెలిపారు. కానీ అక్కడ కొన్ని గుంట నక్కలు చేరి ఇలా ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానిని డెవలప్‌మెంట్‌కు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. గుట్టుగా ఎవరికీ కట్టబెట్టలేదని ఓపెన్ ఆక్షన్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ పిల్లలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి సంబంధించి విషయాల్లో భూసేకరణ చేస్తే అడ్డంకులు సృష్టించొద్దని సూచించారు.

## 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం

మొదటి పేజీ తరువాయి...

అన్నారు.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభజన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సిఎం రేవంత్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ కొనసాగిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఐదేళ్లలో 4,3664 కోట్ల అప్పులు

మొదటి పేజీ తరువాయి...

రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు-రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది.2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు-గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లు-గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

## ఓలా, ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం

మొదటి పేజీ తరువాయి...

నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ పాట్ ఫారమ్ అందుబాటు-లోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు-లో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ పాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు.



## సిర్సా గ్రామంలో రచ్చకెక్కిన బోరు పంచాయతీ

### అధికార పార్టీ పేరు చెప్తూ స్వార్ధపు రాజకీయాలు
### ఇండ్లకు దూరంగా బోరు వేయించేందుకు యత్నం
### అడిగిన కాలనీ వాసులను దూషిస్తూ, దుర్భాషలు
### అధికార పార్టీకి తలొగ్గిన కోటపల్లి ఎంపీడీఓ
### తెర వెనకాల పార్టీని భ్రష్టుపట్టిస్తున్న బాపు రెడ్డి?

చెన్నూర్, మార్చి 27. (ప్రభాత ఉదయం): మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని సిర్సా గ్రామంలో కొత్త గూడెం ఎస్సీ కాలనీకి మంజూరైన బోరు(బోరింగు)ని కొందరు స్వార్థపు నిర్ణయాలతో వారికి ఇష్టమొచ్చిన చోట వేయడానికి సిద్ధమవడంతో ఆవాసాలున్న చోట వేయాలని కోరిన యువకుడిని దుర్భాషలాడడంతో ఈ బోరు పంచాయతీ కాస్త రచ్చకెక్కింది. వివరాలిలా ఉన్నాయి. సిర్సా గ్రామంలోని కొత్తగూడెం ఎస్సీ కాలనీకి నీటి సమస్య తలెత్తుతుందని పలుమార్లు అధికారులకు విన్నవించడంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా బోరు మంజూరు చేశారు. అయితే, తెర వెనకాల కాంగ్రెస్ పార్టీని భ్రష్టుపట్టిస్తున్న బాపురెడ్డి పలువురిని ముందుపెట్టి మేం అధికార పార్టీలో ఉన్నాం మేం చెప్పిందే వినాలి, చేసిందే నడవాలని ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ ఏకపక్ష, స్వార్ధపు నిర్ణయాలతో దుర్భాషలాడుతూ బెదిరింపులకు దిగుతూ జనావాసాలు లేని చోట బోరు వేయించే ప్రయత్నం చేసారు. దాంతో గమనించిన కాలనీ వాసులు అక్కడ ఎందుకు వేస్తున్నారు? అందరికీ అందుబాటులో ఉండేలా ఇండ్ల మధ్యలో వేయాలని కాలనీ వాసులు కోరగా నువ్వెవనివి చెప్పడానికీ సు...నివి.. మాకు ఇష్టం ఉన్న చోట వేస్తాం అంటూ వల్గర్ గా దుర్భాషకాడుతూ వెమునూరి శివారెడ్డి తనను తిట్టాడని వెంకటేష్ సోషల్ మీడియాలో బహిర్గతం చేశారు. దాంతో గ్రామ యువతంతా ఏకమై స్పందిస్తూ నువ్వెవరు నీకు నచ్చిన కాడ బోరు వేసుకోడానికి, అధికార పార్టీలో ఉంటే అదిందే ఆటగా పాడిందే పాటగా చూస్తూ ఉండాలా అని సోషల్ మీడియా వేదికగా మండిపడ్డారు. ఎమ్మెల్యే మీకు ఇష్టం వచ్చినట్టు చేసుకొమ్మన్నడా అని ప్రశ్నించారు. అహంకారంతో దుర్భాషలాడిన శివరెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే, గ్రామానికి చేరుకున్న ఎంపీడీఓ అధికార పార్టీకి తలొగ్గి ఒక ప్లాటు దాటించి బోరు వేయించడమే గాక, ఎమ్మెల్యే పిఎ రమణారావు కి తెలిపినా వారికే సపోర్ట్ గా మాట్లాడడంతో అధికార పార్టీ నేతల తీరుపై గ్రామస్తులు తీవ్ర విమర్శలు, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రిని కలసిన పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జ్ఞాన ప్రకాశ


బుద్వేల్, మార్చి27(ప్రభాత ఉదయం): పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ మంథని జ్ఞాన ప్రకాశ్ గురువారం మద్యాహ్నం ముఖ్యమం త్రి ఎ.రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి గా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. వెటర్నరీ విశ్వవిద్యాలయంలో ఉన్న పశువైద్య కళాశాలలు, పరిశోధన సంస్థల గురించి ముఖ్యమంత్రికి తెలియజేశారు. నాణ్యమైన పశువైద్యులను తయారు చేసి రాష్ట్ర రైతాంగానికి, పెంపుడు జంతువుల అరోగ్యానికి ఎంతగానో సేవలు అందిస్తున్నామన్నారు. డైరీ టెక్నాలజీ లో కూడా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయానికి అన్ని విదాలుగా సహకారం అందజేస్తానని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చెప్పారని డాక్టర్ మంథని జ్ఞాన ప్రకాశ్ తెలిపారు. ముఖ్యమంత్రిని కలసిన వారిలో వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర తదితరులు ఉన్నారు.



ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిని కలసిన పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ మంథని జ్ఞాన ప్రకాష్

# ప్రణవ సామ లక్ష్మారెడ్డి 'గ్రీన్‌విచ్' విల్లాస్‌లో గండబేరుండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హెూమం

## భక్తి పారవశ్యంలో మునిగి తేలిన భక్తులు

రాజేంద్రనగర్,మార్చి 27(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ లోని ప్రణవ సామ లక్ష్మారెడ్డి 'గ్రీన్‌విచ్' విల్లాస్ లో గండబేరుండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హెూమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రణవ సామ లక్ష్మారెడ్డి గ్రీన్‌విచ్ విల్లాస్ భూమి పూజ చేశారు.యాగంతో ఆ ప్రదేశం ఆధ్యాత్మికను సంతరించుకుంది.వేద మంత్రోచ్ఛారణతో ఆ ప్రదేశం మార్మోగిపోయింది.ఈ హెూమానికి హాజరైన భక్తులు, గృహ యజమానులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు.ఈ మహా హెూమంలో సంపద, సుఖశాంతులు,విజయం ప్రసాదించమని లక్ష్మీ నరసింహ స్వామిని ప్రార్థించారు.ఈ హెూమం ప్రాజెక్ట్ అత్యుత్తమ నాణ్యతకు,నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా ప్రణవ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాంబాబు బూరుగు మాట్లాడుతూ... ప్రతిష్టాత్మకమైన నివాస సముదాయాన్ని రూపొందించడం మా లక్ష్యమన్నారు.ఇది విలాసం, సౌకర్యం,స్థిరమైన జీవన విధానానికి నిదర్శనంగా నిలవనుందన్నారు.ఈ హెూమం మా నివాసులకు ప్రపంచ స్థాయి జీవన అనుభవాన్ని అందించే దిశగా మా ప్రయాణాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో, విస్తృత జీవన శైలి సౌకర్యాలతో ఆధునిక విల్లా జీవనాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లేలా రూపుదిద్దుకుంటుందని చెప్పారు.ఈ ప్రాజెక్ట్ అందమైన,సౌలభ్యంతో కూడిన జీవనశైలిని కోరుకునే గృహ కొనుగోలుదారులలో ఆసక్తిని మరింత పెంచనుందని తెలిపారు.మాకు 'ప్రణవ వన్ హైదరాబాద్' దాని ఫేజ్-2 గొప్ప వారసత్వంగా ఉందన్నారు.ఇప్పుడు నగరంలో ఓ విల్లా ప్రాజెక్టను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ ప్రాజెక్ట్‌లో 9 ఎకరాల్లో 90 విల్లాలు నిర్మించనున్నామని చెప్పారు.అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఐజీబీసీ గోల్డ్ సర్టిఫైడ్ ప్రాజెక్ట్ అన్నారు.ఇది రిసార్ట్ విల్లా ప్రాజెక్ట్‌లా రూపుదిద్దుకుంటుందని తెలిపారు.ఈ ప్రాజెక్టను 2026 మార్చి నాటికి పూర్తి చేయనున్నామన్నారు. ఇది సన్‌సిటీ,గచ్చిబౌలికి అనుసంధానంగా ఉంటుందన్నారు.అధునాతన వసతులతో విలువైన ప్రాజెక్ట్‌గా మారుతుందని తెలిపారు.మా ఇతర ప్రాజెక్టులు 'ప్రణవ వన్ హైదరాబాద్' ఫేజ్-2, హస్తినాపురం ఈస్ట్, వెస్ట్‌లో 9 అంతస్థుల భవన సముదాయం,రాయగిరిలో 'టెంపుల్ స్క్వేర్'ప్లాటింగ్ ప్రాజెక్ట్,నల్సార్ రోడ్‌లో 'రుద్రాంశ్ కౌంటీ' ప్లాటింగ్ ప్రాజెక్ట్ ఉన్నాయన్నారు.ప్రణవ సామ లక్ష్మారెడ్డి విల్లా ప్రాజెక్ట్ ఒక ప్రీమియం విల్లా ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకుంటుందని చెప్పారు.ఇది ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఆధునిక జీవనశైలిని ప్రతిబింబిస్తూ..ఈ ప్రాజెక్ట్‌లో క్లబ్ హౌస్,తోటలు, స్విమ్మింగ్ పూల్,క్రీడా సౌకర్యాలు,ఆరోగ్య,వినోద కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా కేటాయించిన ప్రదేశాలు కలవన్నారు.ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉన్నాయన్నారు.సమకాలీన అవసరాలతో పాటు ప్రకృతి అనుకూలమైన ప్రశాంత వాతావరణాన్ని పరిరక్షించడంపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణవ గ్రూప్ చైర్మన్ రవి కుమార్ బూరుగు,ప్రణవ గ్రూప్ డైరెక్టర్ అశోక్ బండారు తదితరులు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్ రాం జయంతి ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, మార్చి27(ప్రభాత ఉదయం): ఏప్రిల్ 5వ తేదీన ఆరాంఘర్ బాబు జగ్జీవన్‌ం చౌరస్తాలో నిర్వహించనున్న మాజీ ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్‌ం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు అందరిని కలుపుకుని ముందుకు వెళ్లాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సూచించారు. జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్ ల ఆధ్వర్యంలో గురువారం మైలార్దేవుపల్లిలోని ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ నివాసంలో బాబు జగ్లీవన్ రాం జయంతి ఉత్సవాల బ్రోచర్ ను ఆయన దళిత సంఘాల నాయకులతో కలసి ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం రాజేంద్రనగర్ సర్కిల్ లో బాబు జగ్జీవన్‌ం, ఆట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తారని, ఈ ఉత్సవాలను ఆం దరు కలసి మెలసి నిర్వహించుకోవాలన్నారు. జయంతి ఉత్సవాలకు తన వంతు పూర్తి సహయ సహకారాలను అందజేస్తానన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడను కలసిన వారిలో దళిత నాయకులు వనం నర్సింహ్మా మాదిగ, కె.ఎస్ దయానంద్, పలుగుచెరువు మహేశ్, పి.జీవన్స్, వర్రి లలిత్, గోల్కొండ రాజ్కుమార్, పంబాల రాజు, మంగళారం శ్రీనివాస్, రగడంపల్లి శ్రావణ్, అనుముల జాన్పాల్, కె.చెన్నయ్య, ఎన్.దనుంజయ్, గోల్కొండ యాదయ్య, జి.సామేల్, ఆదిరాల రవి కుమార్, గొడుగు సంజీవ తదితరులు పాల్గొన్నారు.



ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్ సి అగర్వాల్‌ను కలసి ఫిర్యాదు చేస్తున్న ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరి ప్రసాద్

## అనుమతి లేకుండ వ్యవసాయ కోర్సులు నిర్వహిస్తున్న ప్రైవేటు విశ్వవిద్యాలయాలపై చర్యలు తీసుకోవాలి

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరిప్రసాద్

బుద్వేల్ , మార్చి27(ప్రభాత ఉదయం) : తెలంగాణ లో అనుమతి లేని ప్రైవేటు అగ్రికల్చరల్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రూపావత్ హరి ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఢిల్లీ పూసా లోని భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) లో అగ్రికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్సీ అగర్వాల్ ను కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన ఆంధ్రజ్యోతి తో మాట్లాడుతూ, ఐసీఏఆర్ అనుమతి లేకు ండ తెలంగాణ రాష్ట్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో ఎలాంటి అనుమతి పొందకుండ ప్రైవేటు వ్యవసాయ కళాశాలలు నడుపుతున్న యూనివర్సిటీ లపై చర్యలు తీసుకోవాలని ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ ఆరసీ అగర్వాల్ ను కోరినట్లు తెలిపారు. హైదరాబాద్ లో కావేరి యూనివర్సిటీ, మల్లారెడ్డి యూనివర్సిటీ, అనురాగ్ యూనివర్సిటీ, ఎస్ఆర్ యూనివర్సిటీ, గురునానక్ యూనివర్సిటీ లతో పాటు అనేక పేర్లతో గుర్తింపు లేకుండ వ్యవసాయ కోర్సులను నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. ఐసీఏఆర్ అనుమతులు లేకుండ కొనసాగుతున్న ప్రైవేటు అగ్రికల్చరల్ యూనివర్సిటీలలో చేరుతున్న విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ఇలాంటి అనుమతి లేని ప్రైవేటు కళాశాలలపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరి నట్లు హరిప్రసాద్ తెలిపారు.




## గ్రంథాలయంలో రీడింగ్ వసతులు భేష్

రాజేంద్రనగర్, మార్చి 27(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ గ్రంథాలయాన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బందం సందర్శించింది. ఇటీవలి కాలంతో గ్రంథాలయంలో జరుగుతున్న అభివృద్ధిని సమీక్షించి సంతోషం వ్యక్తం చేసింది. గ్రంథాలయంలో మరిన్ని వరదలు కల్పించాలని బృందం సూచించింది. నూతన పుస్తకాలు, కంప్యూటర్లు, వైఫై సౌకర్యాలను కలిపించ వలసిందిగా సూచించింది. పలువురు పాఠకుల సమస్యలను, అవసరాలను తెలుసుకుంది. గ్రంథాలయంలో మరిన్ని వసతులు కల్పించడానికి ఉన్నత అధికారులకు తెలియచేయవలసిందిగా లైబ్రరియన్ పచ్చా శ్రీనివాస్ కు బృందం సూచించింది. సమీక్ష పై తమ దృష్టికి వచ్చిన సమస్యలను బృందం వినతి పత్రం అందజేసింది.



తలసేమియా సికిల్ సెల్ సొసైటిని సందర్శించిన డాక్టర్ పురాణం మహేశ్వర సిద్ధాంత శర్మ

## తలసేమియ సికిల్ సెల్ సొసైటీ అందిస్తున్న సేవలు అమోఘం

### బ్రహ్మశ్రీ డాక్టర్ పురాణం మహేశ్వర శర్మ సిద్ధాంతి


బుద్వేల్, మార్చి27 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి రాఘవేంద్ర కాలనీ లో గల తలసేమియ సికిల్ సెల్ సొసైటీ ని గురువారం శ్రీ శారదా పీఠం ఆస్థాన వేధ శాస్త్ర పండిట్ బ్రహ్మశ్రీ డాక్టర్ పురాణం మహేశ్వర శర్మ సిద్ధాంతి సందర్శించారు. తలసేమియ సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న వారికి సొసైటి సభ్యులు చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరికి హెచ్బీఏ2 పరీక్షలను తప్పని సరిగ్గా చేస్తున్న సంస్థ సభ్యుల సేవలను ఆయన కొనియాడారు. భవిష్యత్ లో ఈ సంస్థ కు తన పూర్తి సహయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తలసేమియ సికిల్ సెల్ సోసైటీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్, ఛీప్ ప్యాట్రన్ నరేశ్ రతి, ఉపాధ్యక్షులు రత్నావళి, కార్యదర్శి, సీఈఓ సుమన్ జైన్, కార్యనిర్వాహక సభ్యుడు నివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



## తిండి వాళ్లకు... శిక్ష మాకా?

### ప్రశ్నిస్తున్న వెటర్నరీ వర్సిటీ విద్యార్థులు

రాజేంద్రనగర్, మార్చి 27(ప్రభాత ఉదయం) ప్రతి నెల వచ్చే మెస్ బిల్ కంటే ఫిబ్రవరి నెలలో బిల్ పెరగడానికి కారణంగా ఏంటని రాజేంద్రనగర్ వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. టీచర్స్ స్పోర్ట్స్ మీట్ లో తమ హాస్టల్ నుండి వారికి భోజన సదుపాయం అందించడమే శాపమా అంటూ ప్రశ్నిస్తున్నారు. అందుకు సంబంధించిన అధికారుల్ని అడిగితే... నిర్లక్ష్యపు సమాధానం వస్తుంది. "మీరు బీరు బిర్యాని తాగినంత కాదు మీరే వేరే కట్టుకోండి. దానికి మేమేం చేస్తాం." అంటూ పొంతన లేని సమాధానం చెబుతూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. తమను ఏమీ చేయలేరని... ఏం పీక్కుంటారో పీక్కోండి అంటూ దురుసుగా విద్యార్థుల మీదికి మండిపాటు దుస్థితి నెలకొంది. విద్యార్థులు ఇటు హాస్టల్ వార్డెన్ అడుగుతే ఎంత పెరిగితే అంత మీరు కట్టాల్సిందే...తనకేం సంబంధం లేదంటూ తప్పించుకునే సమాధానం చెబుతునన్నారు. ఎటూ తేల్చుకోలేక వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థులు ఈరోజు రాజేంద్రనగర్ లో గల వెటర్నరీ వర్సిటీ వీసీ జ్ఞాన ప్రకాష్ ను కలిసి వినతి పత్రం ఇస్తామని వెళ్తే ఆయన లేకపోవడంతో వారి కార్యాలయంలో తమ వినతి పత్రాన్ని అందజేసినట్టు విద్యార్థులు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో విద్యార్థి నాయకులు ఉమేష్ చంద్ర, సాయి సూర్య, శివ యాదవ్, కార్తీక్ ,హరీష్ లు వున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ అంశంపై వర్సిటీ అధికారుల నుండి రెండు రోజుల్లో సానుకూలంగా స్పందన రాకుంటే వర్సిటీలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికైనా సిద్ధమమే నని వారు హెచ్చరించారు. పెంచిన మిస్ చార్జీలను తగ్గించేంతవరకు తమ పోరాటం కొనసాగిస్తామని వారు ప్రకటించారు



సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

## శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేయాలి

### బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

రాజేంద్రనగర్,మార్చి 27(ప్రభాత ఉదయం) రాజేంద్ర నగర్ లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణం శుభ్రపరచాలని కోరుతూ బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ...ఈనెల 30వ తేదీన ఉగాది,ఏప్రిల్ 6వ తేదీన శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకొని దేవాలయం ప్రాంగణంలో ఉన్న వ్యర్థాలను,మట్టి కుప్పలను తొలగించి దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేయాలని కోరారు.ఉగాది పండుగ శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో వేణుగోపాల్, యాదగిరి,అభినవ్ తదితరులు ఉన్నారు.



డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్‌కు వినతి పత్రం అందచేస్తున్న వై శ్రీదర్ తదితరులు

## రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం ఆవరణలో శుభ్రం చేయాలి

బుద్వేల్, మార్చి27(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామీ (హరిహర క్షేత్రం) మైదానంలో శుభ్రం చేయాలని కోరుతు గురువారం బీజేపీ నాయకులు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ నెల 30న తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ ఉందని, ఏప్రిల్ 6వ తేదీన శ్రీరామ నవమి పండుగ ఉన్న నేపద్యంలో హరిహర క్షేత్రం అవరణలో శుభ్రం చేయించాలని కోరారు. డిప్యూటీ కమిషనర్ ను కలసి వారిలో బీజేపీ నాయకులు వై.శ్రీధర్, ఈ.వేణుగోపాల్, యాదగిరి, వై. అభినవ్ లు ఉన్నారు.

## మహనీయుల జయంతి ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



### ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



రాజేంద్రనగర్,మార్చి 27(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఏప్రిల్ 5,14వ తేదీలలో నిర్వహించే బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఉత్సవాల కమిటీ సభ్యులకు సూచించారు.గురువారం మైలార్ దేవ్ పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో మహనీయుల జయంతి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన ప్రతులను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తరపున చేసే అన్ని ఏర్పాట్లు జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్,ఎమ్ ఆర్ పిఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ,మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్,వర్రి లలిత్ తులసిరామ్, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్ కుమార్,పంభాల రాజు, పలుగుచెరువు మహేష్, మంగళారం శ్రీనివాస్,దాసరి రమేష్,రగడంపల్లి శ్రావణ్,జాన్ పాల్,కె. చెన్నయ్య,గడ్డం సామెల్, నత్తి ధనుంజయ,గొడుగు సంజీవ,ఆదిరాల రవి,జోగి శ్రీనివాస్,ఎడ్లకాడి చంద్ర శేఖర్, అసునూరి బాబురావు,గోల్కొండ యాదయ్య, బర్ల సుమన్, సికెందర్,పి.ప్రవీణ్ కుమార్, వెంకటరమణ, కవ్వగూడెం జనార్దన్, గౌతమ్,రమేష్, సురేష్,నర్సింగ్ రావు,మన్నె శేఖర్,ప్రసాద్, సంతోష్, నాగని ఆనంద్,విజయ్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




గణేష్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీటి పొదుపు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

## నీటిని పొదుపుగా వాడుకోవాలి

రాజేంద్రనగర్, మార్చి27 (ప్రభాత ఉదయం): నీరు జీవనాధారం అని, నీరు లేకుంటే ఏ పనులు కావని, అలాంటి నీటిని ప్రజలు వృదా చేయకుండ విద్యార్థులు వారిని చైతన్యం చేయాలని జలమండలి మైలార్దేవుపల్లి డివిజన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.రేణుక, పుష్పగిరి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు పుష్ప లీల అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ జలమండలి సహకారంతో పుష్పగిరి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న నీటి పొదుపు అవగాహన కార్యక్రమాలు గురువారం గణేశ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే నీటి పొదుపు పై అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ ఇండ్లలో కూడా నీటిని వృదా చేయకుండ ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.మాధవి, ఎన్.మాణిక్యరెడ్డి, విద్యార్థులు, జలమండలి సిబ్బంది జియావుద్దీన్, గోపాల్రావు, ప్రసాద్, రఘునాయక్, ఇంతియాజ్, పృధ్వీరాజు పాల్గొన్నారు.



## పోలీస్ సిబ్బందికి ఆధునాతన ట్రాఫిక్ పరికరాలు అందజేసిన జిల్లా ఎస్పీ

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి27(ప్రభాత ఉదయం)జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాగంగా అమలు పరిచే ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరుచటకు అధునాతన పరికరాలు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందనీ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. అందుకు సంబంధించిన ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్-10, రిఫ్లెక్ట్ జాకెట్స్ -10, బ్రీత్ అనలైసర్స్ -09, బొల్లార్డ్స్ -50, బాటమ్స్ -20 , రేడియం టేప్ రోలర్స్ -25 పరికరాలను జిల్లా ఎస్పీ గురువారం తన ఛాంబర్ లో ట్రాఫిక్ ఎస్సై బాల చందర్ కు అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఐ- జిల్లా లో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అధునాతన ట్రాఫిక్ పరికరాలను ట్రాఫిక్ మరియు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తేవడం జరిగిందనీ అన్నారు. గతంలో ఉన్నా బ్రీత్ ఆనలైసర్ స్థానంలో మార్పులు జరిగి నాబ్ లేకుండానే కేవలం బ్లో చెయ్యడం ద్వారా నే అది సెన్సార్ తో పని చెయ్యడం ద్వారా మధ్యం సేవించిండా లేదా అనేది ఈ నూతన పరికరం ద్వారా కన్ఫర్మ్ చేసుకోవచ్చని అన్నారు . కాలానుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి , ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి మరియు ట్రాఫిక్/పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్ గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ ఒ సతీష్ కుమార్, ట్రాపిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## తొండుపల్లిలో ప్రభుత్వ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

### కబ్జాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

శంషాబాద్, మార్చి 27( ప్రభాత ఉదయం) ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లిలోని లేఅవుట్ లొ పార్కు స్థలాన్ని కబ్జా చేశారని వచ్చిన ఆరోపణలపై గురువారం ఆయన క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. శంషాబాద్ తాసిల్దార్ రవీందర్ దత్. మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు లను అడిగి వివరాలు తెలుసుకున్నారు . ఎక్కడైనా సరే ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నీటి కుంట ను మట్టితో పూడ్చి ప్లాట్ గా మార్చి విక్రయించినట్లు తమకు దృష్టికి వచ్చిందని దానిని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శంషాబాద్ తో పాటు మరి ఎక్కడైనా సరే ప్రభుత్వ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉన్నదని అన్నారు.



## శ్రీసేవాలాల్ మహారాజ్ మాలధారణ స్వీకరణ


కేటిదొడ్డి, మార్చి27(ప్రభాత ఉదయం) బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ , శ్రీ జగదాంబ భవాని మాతా మాల ధారణ దీక్షల్లో భాగంగా గురువారం వివిధ తండాలకు చెందిన భక్తులు 11 రోజుల మాలధారణ స్వీకరించారు. కేటిదొడ్డి మండలం ఉమిత్యాల తండా శ్రీశ్రీశ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ , శ్రీజగదంబదేవి ఆలయంలో ఉమిత్యాల తండాకు చెందిన అమ్రేష్ పూజారి, ఎన్. రవి నాయక్ ఆధ్వర్యంలో తూర్పుతండా, గువ్వలదిన్నె తండా, కొత్తపాలెం తండా, నల్లగట్టు తండా, పూజారి తండా కు చెందిన 55 మంది భక్తులు మాలధారణ స్వీకరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేనా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దన్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తులు అహ్వానం

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి27(ప్రభాత ఉదయం)గద్వాల జిల్లాలో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ /ఎస్టీ/ బిసి /మైనారిటీ విద్యార్థుల నుండి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తులు సమర్పించు ఆఖరి తేదిని మార్చి 31 నుండి మే 31 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి. సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ మెట్రిక్ చదువుతున్న ప్రస్తుత , రెన్యువల్ విద్యార్థులు తమ వివరాలను http://www.epass.cgg.gov.in వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని, ఈ విషయాన్ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ , ప్రైవేట్ కళాశాల యాజమాన్య ప్రతినిధులు తమ విద్యార్థుల వివరాలను నమోదు చేయించాలన్నారు.

## నవోదయ పరీక్ష ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ





గద్వాల ప్రతి నిధి, మార్చి 27 (ప్రభాత ఉదయం) ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.గద్వాల మండలంలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న శిల్ప, శ్రీనివాస్ రెడ్డి దంపతుల కూతురు సాత్విక మరియు ఇటిక్యాల మండలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జయలక్ష్మి , పండరినాథ రెడ్డి దంపతుల కూతురు అవంతిక రెడ్డి అత్యంత ప్రతిభను కనబరిచి నవోదయ సీటు సాధించారు. విద్యార్థులు సీట్లు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

### నేరాల నిర్మూలనకై, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే

# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

### యువత బెట్టింగ్ సైడ్ వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దు: గద్వాల్ సీఐ టి.శ్రీను





గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 27(ప్రభాత ఉదయం) జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం లోని తెలుగు పేట, బీసీ కాలని , శివాలయం , రవీంద్ర స్కూల్ ఏరియాలో సాయంత్రం 5:30 గంటల నుండి 07:30 గంటల వరకు గద్వాల్ సీఐ టి. శ్రీను ఆధ్వర్యంలో ఎస్ఐ లు-06, అర్.ఎస్సై లు -03, పోలీస్ సిబ్బంది మొత్తం 42 మంది సిబ్బంది తో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. మూడు పార్టీలుగా విడిపోయి నాలుగు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తుల వ్యక్తిగత వివరాలు సేకరించి, వారిని పేస్ రికగ్నిషన్ సిస్టం యాప్ ద్వారా, వారి వేలిముద్రలు తీసుకొని వారిపై గతంలో ఏదైనా నేరాలు ఉన్నాయా అనే విషయాన్ని చెక్ చేసి సుమారు 200 ఇళ్లను సోదాలు నిర్వహించడం జరిగింది. సరైన పత్రాలు లేని 79 ( ద్విచక్ర వాహనాలు -67, ఆటో లు-10, ఫోర్ వీలర్ - 02) వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ....నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా వంటి విషయాలు తెలుసుకెందుకు ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే యువత బెట్టింగ్ సైడ్ వెళ్లి ఆర్థికంగా నష్ట పోయి తమ విలువైన మంచి భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని అన్నారు.కష్టపడకుండా డబ్బులు రావనే విషయాన్నీ గ్రహించాలని అన్నారు. వాహన దారులు తప్పకుండా అన్ని డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు, శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజలు గ్రహించాలని అన్నారు. మహిళల భద్రతే పోలీస్ ప్రధాన లక్ష్యం అని, మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలుచేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుంది, వారి రక్షణ కోసం షి టీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు..వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చెక్ చేసి తమ వాహనాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. వ్యాపార సముదాయాల దగ్గర, కాలనీ లలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. సైబర్ నేరాల పాట్ల జాగ్రత్తగా ఉండాలనీ, మొబైల్ ఫోన్స్ లను జాగ్రత్తగా వినియోగించాలని, చిన్న చిన్న తప్పులతో విలువైన డబ్బులను పోగొట్టుకోవద్దు అని, ఎవరైనా సైబర్ నేరాల కు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్ లను సంప్రదించాలని అన్నారు. అనంతరం పొక్సో కేసుల నమోదు, శిక్షలు , బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ పర్యవ్యాసనల గురించి, ట్రాపిక్ రూల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ సర్కిల్ ఎస్సై లు , అర్ . ఎస్సై లు, పోలీస్ సిబ్బంది, కాలని ప్రజలు పాల్గొన్నారు.

# జోరుగా ఫిల్టర్ ఇసుక దందా

### మట్టి నుంచి ఇసుక చేస్తున్న మాఫియా గ్యాంగ్

గద్వాల ప్రతినిధి, మార్చి27(ప్రభాత ఉదయం)జిల్లాలో ఎక్కడపడితే అక్కడ మట్టి పర్మిషన్ లేకుండా మట్టిని తోవి కుప్పలుగా పోసి, తడిగా ఉన్న మట్టిని బాగా ఎండబెట్టి వీటి నుంచి మోటార్ ద్వారా ఫిల్టర్ చేసి, వాటి నుంచి ఇసుకను వేరు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడమే కాకుండా, అమాయక ప్రజలను మోసగిస్తూ నాణ్యతలేని ఇసుక వ్యాపారం చేస్తున్నారని ఆరోపణలున్నాయి. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న 24 గంటల కరెంటు ఫిల్టర్ ఇసుక వ్యాపారాలకు గొప్ప వరంగా మారిందని చెప్పుకోవచ్చు. పంటలు పండించుకోవడానికి రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత విద్యుత్తు కొంతమంది వ్యాపారులకు వరంగా మారింది. ఫిల్టర్ ఇసుక మాఫియా గ్యాంగ్ ఇసుకను ఫిల్టర్ చేయడానికి ప్రభుత్వం వ్యవసాయానికి ఉచితంగా సరఫరా చేసే కరెంటును వినియోగించుకొని, బోరు ద్వారా మోటార్లతో మట్టి నుంచి ఇసుకను తీసి ఒక దగ్గర స్టోరేజ్ చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కరెంటు మీటర్లు లేకుండా ఎలక్ట్రికల్ వారి పర్మిషన్ లేకుండా అక్రమంగా 24 గంటలు కరెంటు వాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వాన్ని కళ్ళు గప్పి, ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ ఉచిత విద్యుత్తును అక్రమ మార్గంలో వాడుకుంటూ దందాలో లక్షలు గడిస్తున్నారు.

### పట్టపగలే ఫిల్టర్ ఇసుక తయారీ

గట్టు మండలం చిన్నోనిపల్లి రిజర్వాయర్, ధరూర్ మండలం గూడెందొడ్డి రిజర్వాయర్, ర్యాలంపాడు రిజర్వాయర్‌లలో ఫిల్టర్ ఇసుక దందాకు కేంద్రంగా మారింది. రిజర్వాయర్‌ల వైపు అధికారులు ఎవరు కన్నెత్తి చూడకపోవడంతో అక్రమార్కులకు వరంగా మారింది. దర్జాగారాత్రింపగల్లుదర్జాగా ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన 99 ప్యాకేజ్ కాలువ నిర్మాణం అసంపూర్తిగా ఉండటం అక్రమార్కులకు వరమైంది. పార్చర్ల, గోనుపాడు గ్రామాల శివారులో ఆయకట్టు మట్టిని తవ్వి దానిని ఫిల్టర్ చేసి యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా చేస్తూ లక్షలు గడిస్తున్నారు. అయినా సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఏదో అర్ధరాత్రి వేళలో ఈ దందా గుట్టుగా సాగడం లేదని, యథేచ్ఛగా పట్టపగలే వ్యవసాయ బోర్ల వద్ద ఫిల్టర్ చేస్తున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక వ్యాపారులు సిండికేట్ గా మారి అధికారులను మచ్చిక చేసుకుంటూ తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### కఠిన చర్యలు తీసుకుంటాం:

### బివీ రమణ, జిల్లా మైనింగ్ శాఖ అధికారి

కృత్రిమంగా ఇసుక తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. గతంలో ఇసుక ఫిల్టర్లన్నీ ధ్వంసం చేశాం. మళ్లీ




చిన్నోనిపల్లి రిజర్వాయర్‌లో ఇసుక డంప్‌ను స్వాధీనం చేసుకున్న పోలీస్ రెవెన్యూ శాఖ అధికారులు

ఇసుక ఫిల్టర్లు నడుస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. దాడులు నిర్వహించి బాధ్యులపై కేసులు నమోదు చేస్తాం. ఇసుక తరలించే వాహనాలను సీజ్ చేస్తాం.

### అక్రమంగా ఫిల్టర్ ఇసుక తయారు చేస్తే చర్యలు తప్పవు: గట్టు మండల తహసిల్దార్ ఎం డి సలీముద్దీన్

మండలంలో ఎక్కడైనా ఫిల్టర్ ఇసుక తయారు చేస్తే వారిపై చిన్నోనిపల్లి రిజర్వాయర్ లో ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని పోలీసులు సహకారంతో ఫిల్టర్ ఇసుక కేంద్రాలను సీజ్ చేసి, ఇసుక డంపులను సీజ్ చేశారు.




### రామోజీ ఫిలిం సిటీలో పేదలకు కేటాయించిన భూములను

# వెంటనే పేదలకు ఇవ్వాలి

### భూ పోరాటం నిర్వహించిన పేదలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండించండి:సీపీఎం జిల్లా కమిటీ

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి27(ప్రభాత ఉదయం) ఇబ్రహీం పట్నం మండల పరిధిలో నాగన్ పల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 189, 203 లో 577 మందికి ఇండ్ల పట్టాలు పేదలకు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ భూములను రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం కబ్జా చేసింది. పేదలకు మరొక చోట భూములు కేటాయిస్తానని నమ్మించి మోసం చేసింది. అనేక సంవత్సరాలు వేచి చూసిన పేదలు తమకు కేటాయించిన భూముల మీదకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని సిపిఎం జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకటస్వామితోపాటు జిల్లా కమిటీ సభ్యులు వివి నరసింహ, ఉప్పేరు నరసింహ విలేకరులతో మాట్లాడుతూ పేదలను అడ్డుకోవడమే కాకుండా లాటి ఛార్జ్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. పేదలకు న్యాయం చేయాలని పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులను అరెస్టు చేయడాని తీవ్రంగా ఖండించారు. పేదల భూములను కబ్జా చేసిన వారిని వదిలేసి పేదలకు కేటాయించిన భూమిని పేదలకే ఇవ్వాలని పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మరియు ఇతర నాయకులను గాయపరిచి అరెస్టు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మా భూములు మాకు దక్కుతాయని అనేక ఆశలతో ఉన్న పేదలకు ప్రభుత్వం వెంటనే పొజిషన్ చూపించాలని కోరారు. రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం పేదలకు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేసి పేదలకున్న భయాందోళనలను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన సీపిఎం నాయకత్వాన్ని మరియు పేదలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు ఆంజనేయులు, రాజేష్, నిజాం పాల్గొన్నారు.



## పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల మౌన ర్యాలీ కొవ్వొత్తులతో నివాళి

కొత్తకోట, మార్చి 27(ప్రభాత ఉదయం) ఏపీ,లోని రాజమండ్రి సమీపంలో రెండు రోజుల కిందట జరిగిన ప్రమాదంలో మృతిచెందిన పాస్టర్ ప్రవీణ్ కు కొత్తకోట రీజియన్ పాస్టర్ అసోసియేషన్ ఎంబి చర్చ్ ,హెబ్రోను సంఘల ఆధ్వర్యంలో క్రైస్తవులు గురువారం ఏం బి చర్చి నుండి కొత్తకోట పట్టణంలో మౌన ర్యాలీ, కొవ్వొత్తులతో చౌరస్తాలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల అనుమానాలు ఉన్నాయని ప్రవీణ్ ది ప్రమాదం కాదని ఇది ముమ్మాటికి హత్యానని అన్నారు. అనతి కాలంలో క్రైస్తవులపై దాడులు పెరిగిపోయాయని దాడులు చేస్తున్నటువంటి వారిపై ఏపీ,తెలంగాణ ప్రభుత్వాలు వీరి పట్ల కఠిన చర్యలు తీసుకొని క్రైస్తవులను కాపాడాలని చెప్పారు. ఏపీ ప్రభుత్వం పాస్టర్ ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.చంద్రశేఖర్ చైర్మన్, ఆర్ శాస్త్రి, వైస్ చైర్మన్, పి పౌలు సెక్రెటరీ, ఎం విజయ్, విలియమ్స్, పాస్టర్ మెన్నో సైమన్, కే కురుపయ్య, పద్మఅయ్యన్న, నిక్సన్,జయరాజ్, ప్రియదర్శనం, పి సురేష్, జెడి సంపత్, కిరణ్, జాన్, రత్నం, తదితరులు పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608